# ఆలోచన అద్భుతం.. ఆచరిస్తే మంచి ఫలితం



రైతు శివరాం నిర్మించుకున్న వాటర్ సంపు

మెదక్, (నమస్తే తెలంగాణ ప్రతినిధి), మార్చి 28: ఒక ఆలోచన జీవితాన్నే మార్చేసింది అనే విధంగా భూగర్భ జలాలు అడుగంటు తున్న తరుణంలో ఓ రైతుకు వచ్చిన అద్భుత ఆలోచన ఇది. నిరంతరం బోర్లు నడిపించా ల్సిన అవసరం లేదు. కరెంట్ కోతలున్నా ఇ బ్బందులు ఉండవు. బోరు మోటర్లు కాలిపో యే పరిస్థితి ఎదురవదు. బోర్లు నడిచినప్పు డు సంపులో నీళ్లు నింపుతున్నాడు. ఆ నీటిని పొలానికి పారిస్తున్నాడు. పొలానికి నిరంతరా యంగా నీరందిస్తున్నాడు మద్దూరి శివరాం.

**గతంలో సమస్యలేదు..**

రామాయంపేట మండలంలోని కాట్రియాల గ్రామానికి చెందిన మద్దూరి శివరాం సుమా రు 20 ఎకరాల్లో వరి పొలం వేశాడు. గతం లోనూ ఇలాగే వేశాడు. కానీ ఎప్పుడు కూడా నీటి సమస్య రాలేదు. ఈసారి పొలం వేశాడు. కానీ భూగర్భజలాలు అడగంటుతున్న సమ యంలో కరెంట్ ఇబ్బందులు, బోర్లు కాలిపో వడం, పంటకు సరిపడా నీళ్లు అందక ఎండి పోవడం లాంటి సమస్యలు ఎదురవుతు న్నాయి. దీంతో ఆ రైతుకు ఆలోచన వచ్చింది. తన పొలం వద్ద పెద్ద ఎత్తున వాటర్ స్టోరేజ్ కోసం సుమారు రూ.8 లక్షలు ఖర్చు చేసి, ఓ సం పు నిర్మించాడు. నాలుగు బోర్ల నీటిని అందులో నింపుతున్నా డు. తరువాత బోర్లు బంద్ చేసి సంపు నుంచి నీటిని పొలానికి పారిస్తున్నాడు. దీంతో నిరంత రాయంగా బోర్లు నడిపించడంలే దు. బోరు మోటర్లు కాలిపోయే పరిస్థితి ఉండదు. అలాగే కరెంటు కోతలు ఉన్నా ఇబ్బందులు ఉండ వు. ఈ ఆలోచన చుట్టుపక్కల రైతులను ఆలోచింపజేస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు రైతులకు ఇలా సంపులు నిర్మించుకో వడానికి రుణాలిస్తే ఎంతో మేలు జరుగు తుందని పలువురు రైతులు చెబుతున్నారు.

**రైతులను ప్రభుత్వం పోత్సహించాలి**



నేను సొంతంగా లక్షల రూపాయలు ఖర్చు చేసి సంపు నిర్మించా. ఇది అందరు రైతులకు సాధ్యం కాదు. చాలా మంది చిన్న, సన్నకారు రైతులు ఉన్నారు. ఇలాంటి సంపులు రైతులు నిర్మించుకోవ డానికి ప్రభుత్వం ముందుకురావాలి. ఇలాంటి విష యాల్లో రైతులకు అవగాహన కల్పించి రుణాలు అందిస్తే సాగునీటి కష్టాలు వచ్చినా ధీటుగా ఎదుర్కొనేందుకు పరిష్కారం దొరుకుతుంది.

- మద్దూరి శివరాం, రైతు, కాట్రియాల



శివరాం సంపుతో పారిస్తున్న వరి పొలం

## వైఫర్ కళాశాలలో జౌషద్-25 అంతర్జాతీయ సదస్సు




విజేత పూజబాలకు నగదు బహుమతిని అందజేస్తున్న ముఖ్య అతిథులు

నర్సాపూర్, మార్చి 28: నర్సాపూర్‌లోని వి ష్ణు ఫార్మసీ కళాశాలలో(వైఫర్) శుక్రవారం జౌషద్-2025 అంతర్జాతీయ సదస్సును ని ర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా తెలంగాణ డ్రగ్ కంట్రోలర్ అసిస్టెంట్ డైరెక్టర్ పి.వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌జెన్ బయో టెక్ లిమిటెడ్ ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ డా.కె.కోటేశ్వరరావు, స్పీకర్‌గా యూఎస్‌ఏ సీ నియర్ రీసెర్చ్ సైంటిస్ట్ డా.నికిల్ పతక్ పా ల్గొన్నారు. కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పలు ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నా రు. డ్రగ్ డెవలప్‌మెంట్, ఫార్మలాజికల్ ఎఫె క్ట్స్ గురించి వివరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయన్నారు. వాటి ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు 700 మంది రిజిస్ట్రేషన్ చేసుకు న్నారని యాజమాన్యం తెలిపారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ డా.ఎ.రమేశ్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ వెంకటేశ్ పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలి

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గంగారాం**



చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ సంక్షేమ సంఘం

రామాయంపేట, మార్చి 28: దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సం ఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగా రాం డిమాండ్ చేశారు. శుక్రవారం రామా యం పేటలోని ఏప్రిల్ 2న చలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించారు. బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్లను కల్పించాలని తెలంగాణ అసెం బ్లీలో తీర్మానించడం హర్షించదగ్గ విషయమ న్నారు. తెలంగాణలో ఆమోదించిన బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులోనూ ఆమోదం తెలుపాలని కోరారు. కార్యక్ర మంలో పోచమ్మల గణేశ్, సుంకోజు దామో దర్, అల్లాడి వెంకటి, మామిడి సిద్ధరా ములు, భూమ కిషన్, రాము, నరేశ్, శ్రీశైలం వెంకటేశ్, స్వామి, సత్యనారాయణ, యాదిగిరి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో దూసుకెళ్తున్న వెల్దుర్తి సొసైటీ




సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి

వెల్దుర్తి, మార్చి 28: వెల్దుర్తి ప్రాథమిక సహ కార సంఘం అభివృద్ధి పథంలో కొనసాగు తున్నదని సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి అన్నారు. శుక్రవారం సహకార సంఘ భవ నంలో వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ద్వారా స్వల్పకాలిక రుణాలు రూ.12.13 కోట్లు, దీర్ఘకాలిక రుణాలు రూ.28 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. 2024-25లో 174 బస్తాల విత్తనాలు, 1490 టన్నుల యూరియా, 1585 టన్నుల కాంప్లెక్సు, 942 బ్యాగుల పొటాష్ విక్రయిం చినట్లు తెలిపారు. 21 కొనుగోలు కేంద్రాల ద్వారా 6319మంది రైతుల నుంచి 2,78,938 క్వింటాళ్ల ధాన్యం కొన్నట్లు తెలి పారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు కరణం మురళీ, సీఈవో సిద్దయ్య, డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాచల రామయ్యకు పేట నుంచి కోటి తలంబ్రాలు



రామాయంపేట, మార్చి 28: భద్రాచల రా మయ్య రామాయంపేట నుంచి కోటి తలం బ్రాలను ఆ సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు, విహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు సత్య నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం అందజే శారు. రామయ్య కల్యాణానికి రాష్ట్ర వ్యాప్తం గా గ్రామగ్రామాన తిరిగి కోటి తలంబ్రాలను పోగేసి భద్రాచలానికి తీసుకెళ్తామన్నారు.

## కొనసాగుతున్న పశుగణన



పెద్దశంకరంపేట, మార్చి 28: మండలంలో చేపట్టిన 21వ జాతీయ పశుగణన కొనసాగుతున్నది. ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని మండల పశు వైద్యాధి కారి నిజాం హుస్సేన్ శనివారం తెలిపారు. గ్రామంలో పశుపోషకుల వద్దకు వెళ్లి పశువుల వివరాలను ట్యాబ్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

**- సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**



నర్సాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



నర్సాపూర్‌లో కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, మార్చి 28: మండలంలోని నాగు లపల్లికి చెందిన చుక్కా నరేందర్‌రెడ్డికి రూ.15 వేల సీఎంఆర్ఎఫ్ మంజూరైంది. శుక్రవారం బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి నర్సాపూర్‌లోని క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆ ర్ఎఫ్ పేదలకు ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సత్యంగౌడ్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు జీవన్‌రెడ్డి, సూరారం నర్సింహులు తదితరులు పాల్గొ న్నారు. నర్సాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు తొంట వినయ్ నాయనమ్మ తొంట రామమ్మ(95) శుక్రవారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్ఎస్ నాయ కులు నాగరాజుగౌడ్, ప్రసాద్, జగపతి తదిత రులు ఉన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు వెంటనే పంపిణీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చిలిపిచెడ్, మార్చి 28: మండ లంలోని పలు గ్రామాలకు చెం దిన 46 కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీని వెంటనే పంపిణీ చేయాలని పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్, గౌతాపూర్ మాజీ సర్పంచ్ శంక రయ్య డిమాండ్ చేశారు. శుక్ర వారం మండల నాయకులు విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ మూడు నెలల కింద నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి కల్యా ణలక్ష్మి చెక్కుల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేసి, తర్వాత మంత్రితో పంపిణీ చేయిస్తామని తెలిపిన ఇప్పటికీ అందజేయక పోవడం బాధకారమన్నారు. కాంగ్రెస్ నాయ కులు మంత్రితో చెక్కులు పంపిణీ చేయించా లని, సాధ్యం కాకపోతే తమ ఎమ్మెల్యే సునీ తాలక్ష్మారెడ్డి ద్వారా చెక్కులు పంపిణీ చేయి స్తామన్నారు. వారంలో పంపిణీ చేయకపోతే తహసీల్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచులు యాదగిరి, వెంక ట్‌రెడ్డి, భీమయ్య, నర్సింహారెడ్డి, నాయకులు గోపాల్‌రావు, రాజుయాదవ్ పాల్గొన్నారు.

## 400 చ.అ.లోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి



ధర్మారంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎండీ గౌతమ్

**రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్**

వెల్దుర్తి, మార్చి 28: ఇందిరమ్మ ఇండ్లను రూ.5 లక్షలతో 400 చదరపు అడుగుల విస్తీ ర్ణంలో నిర్మించుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన ధ ర్మారంలో శుక్రవారం పర్యటించారు. నిర్మా ణంలో ఉన్న పలు ఇండ్లను అదనపు కలెక్టర్ నగేశ్, గృహ నిర్మాణ శాఖ జిల్లా పీడీ మాణ్యి క్యంతో కలిసి పరిశీలించారు. 400 చదరపు అడుగుల్లోనే ఇండ్లను నిర్మించాలని, ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించరాదని తెలిపారు. ఇండ్ల మంజూరుకు ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని, లబ్ధిదారులు వారి ఫోన్‌లోనే ఇందిరమ్మ ఇం డ్ల యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఫొటోలు తీ సి అప్‌లోడ్ చేయాలన్నారు. జిల్లా పీడీ మాణి క్యం మాట్లాడుతూ జిల్లాలోని 21 గ్రామా ల్లో 1555 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయ న్నారు. ఆయన వెంట తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో ఉమాదేవి, ఎంపీవో విఘ్నేశ్వర్, నాయకులు మహేశ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సుధా కర్‌గౌడ్, సత్యంగౌడ్, మల్లేశం ఉన్నారు.

## మలి దశ ఉద్యమంలో కవుల పాత్ర ఎనలేనిది

**ఉగాది కవి సమ్మేళనంలో సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి**



మెదక్, మార్చి 28 (నమస్తే తెలంగాణ): అన్ని ఉద్యమాల్లో కవితో ద్యమం ముందుందని, మలి దశ తెలంగాణ ఉద్యమంలో కవి పాత్ర ఎనలేనిదని తెలంగాణ తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్ జీవో భవన్‌లో తెలంగాణ రచయితల సం ఘం అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో శుక్ర వారం ఉగాది కవి సమ్మేళనం నిర్వహించా రు. పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన కవులు వారి స్వీయ కవితలు వినిపించారు. ఉగాది ఉషస్సులు విరబూయాలని, సమ సమాజ స్థాపనకు నడుంబిగించాలని, అసమానతలు తొలిగిపోవాలని. భిన్నత్వంలో ఏకత్వ మై సాగాలని ఆకాంక్షించారు. తెరసం జిల్లా అధ్యక్షురాలు కవి త మాట్లా డుతూ చరిత్రకు వారధులు కవులు, భావితరాలకు తెలియాలంటే కవులు కలాలు కదిలించాలన్నారు. తెరసం రాష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకర్, ప్రధాన కార్యదర్శి వి.శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్, జంట నగరాల అధ్య క్షుడు కందుకూరి రాములు, పీఆర్‌టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్య నాయ క్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్, అను రాధ, అంజగౌడ్, ఎండి. ఇక్బాల్, సంతోష్, మల్లేశం, వెంకటేశం పాల్గొన్నారు.

## ట్రాక్టర్, టీవీఎస్ ఎక్సెల్ ఢీకొని ఒకరు మృతి

చిలిపిచెడ్, మార్చి 28: ట్రాక్టర్, టీవీఎస్ ఎక్సె ల్ ఎదురెదురుగా ఢీకొని ఎక్సెల్‌పై ఉన్న ఇద్ద రిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మహిళకు తీవ్ర గాయాలైన ఘటన చిలిపిచెడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిట్కుల్ శివారులో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు, స్థాని కులు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్కుల్ నుంచి జోగిపేటకు వెళ్తున్న ట్రాక్టర్, జోగిపేట నుంచి చిట్కుల్ బద్రియ తండాకు అందోల్ మండలం కిచ్చన్నపల్లికి చెందిన మల్లయ్య (55), బద్రియ తండాకు చెందిన మహిళ హంసీబాయి (35) ఇద్దరు ఎక్సెల్‌పై వస్తున్నా రు. ట్రాక్టర్, ఎక్సెల్ ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. దీంతో ఎక్సెల్‌పై ఉన్న వ్యక్తి మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. హంసీబాయికి తీవ్ర గాయాలయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు, స్థానికుల సాయంతో అంబులెన్స్‌లో జోగిపేట ప్రభుత్వ దవాఖానకు క్షతగాత్రురాలిని తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు



అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న తహసీల్దార్, ఆర్ఐ

చిలిపిచెడ్, మార్చి 28: ప్రభుత్వ భూమిల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సింధూజ, ఆర్ఐ సునీల్ చౌహాన్ హెచ్చరించారు. శుక్ర వారం చండూర్‌లో ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను వారు పరి శీలించారు. అనంతరం నోటీసులు జారీ చేసి, నిర్మాణాలను కూల్చివేశారు. కార్యక్ర మంలో మండల రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో ఆరోగ్య శిబిరం




నర్సాపూర్, మార్చి 28: ప్రభుత్వ డిగ్రీ కళా శాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లిలో శుక్రవారం ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు కిరణ్, రాహుల్, స్నేహ వలంటీర్లకు వైద్య పరీక్షలు చేశారు. ప్రోగ్రాం అధికారి సురేశ్‌కుమార్, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



భుజాలి

నర్సాపూర్, మార్చి 28: ప్రభుత్వ దవా ఖానకు వెళ్లిన మహి ళ అదృశ్యమైన ఘట న మండలంలోని మూసాపేట్ జయ రాంతండాలో జరి గింది. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం.. జయరాంతండాకు చెందిన మెగావత్ భుజాలి (52) ఈ నెల 25న దవాఖానకు వెళ్తానని చెప్పి, నర్సాపూర్ ఏరియా దవాఖానకు వెళ్లింది. మధ్యాహ్న సమయంలో భుజాలి కొడుకు ఫోన్ చేయగా ఇంటికి వస్తున్నానని చెప్పింది. కొంత సమయం తర్వాత ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో తన తల్లి ఆచూకీ గురించి తెలిసిన వారి వద్ద, చుట్టు పక్కల వెతికినా ఎలాంటి సమాచారం లభించలేదు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

## చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దశంకరంపేట, మార్చి 28: పెద్దశంకరం పేట తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాస్ చలివేంద్రాన్ని ప్రారంభించారు.



## టీబీ రహిత జిల్లాగా మారుద్దాం: డీఎంహెచ్‌వో



క్షయవ్యాధి గ్రస్తులకు మెడికల్ కిట్లను అందజేస్తున్న జిల్లావైద్యాధికారి శ్రీరాం

రామాయంపేట, మార్చి 28: జిల్లాను క్షయవ్యాధి రహిత జిల్లాగా మారుద్దా మని జిల్లా వైద్యాధికారి శ్రీరాం పేర్కొ న్నారు. శుక్రవారం మండలంలోని డి.ధర్మారం పీహెచ్‌సీని సందర్శించి, క్షయ వ్యాధిగ్రస్తులకు మెడికల్ కిట్లు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆరోగ్య సిబ్బంది అనునిత్యం గ్రామాల బాట పట్టి ప్రజలను ఆరోగ్యవంతు లుగా చేయాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని, సిబ్బంది అందుబా టులో ఉండాలన్నారు. సమావేశంలో వైద్యు రాలు హరిప్రియ, సూపర్‌వైజర్లు, ఏఎన్ ఎంలు, ఆశవర్కర్లు ఉన్నారు.

## మిగితా రైతులకు పంట రుణమాఫీ చేయాలి



సొసైటీలో మాట్లాడుతున్న చైర్మన్ ధర్మారెడ్డి

చిలిపిచెడ్, మార్చి 28: సోమక్కపేట సొసై టీలో 258 మంది రైతులకు రుణమాఫీ చేయాలని, మండలంలోని పట్టా భూమి కలిగిన రైతులకు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి తెలిపారు. శుక్రవారం సోమక్క పేట సొసైటీలో ధర్మారెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సొసైటీ తరుపున పట్టా భూమి కలిగిన రైతు లాందరికీ రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సొసైటీలో రైతులు రూ.వేయితో సభ్యత్వం తీసుకోవాలన్నారు. శీలాంపల్లి గేటు వద్ద ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు లీజుకు ఇవ్వ డానికి డైరెక్టర్లు అందరూ తీర్మానించినట్లు తెలిపారు. మూడు ఎకరాల రైతుకు రైతు నేస్తం కింద పది లక్షలు ఇస్తామన్నారు. సమా వేశంలో సీఈవో పోచయ్య, డైరెక్టర్లు శ్రీనివా స్‌రెడ్డి, విఠల్, పోచయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మీద కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

మెదక్, మార్చి 28 (నమస్తే తెలంగాణ): కాం గ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ అని చెప్పి మో సం చేసిందని, రైతుల మీద ఆ పార్టీకి చిత్త శుద్ధి లేదని బీజేపీ ఎమ్మెల్సీ చిన్నమలై అంజి రెడ్డి ఆరోపించారు. బీజేపీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ఆధ్వర్యం లో శుక్రవారం మెదక్ కలెక్టరేట్ ఎదుట రైతు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీని బేషరతు గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నద ని వాపోయారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పటి వరకు 355 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.

## పదో తరగతి పరీక్షలకు 32 మంది గైర్హాజర్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 28: పదో తర గతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నా యి. ఐదో రోజు శుక్రవారం భౌతిక శాస్త్రం పరీక్ష జరిగింది. జిల్లా వ్యాప్తంగా 68 పరీక్షా కేంద్రాల్లో 10,517 మందికి 10,485 మంది హాజరయ్యారు. 32మంది గైర్హాజర య్యారు. కొల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్ లోని నాలుగు పరీక్షా కేంద్రాలను డీఈవో రాధాకిషన్ సందర్శించారు. హవేళీఘనపూర్, నర్సాపూర్, నార్సింగి, చేగుంట, మెదక్ మం డలాల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీలు చేశా రు. జిల్లాలో 99.70 శాతం హాజరైనట్లు డీఈ వో తెలిపారు. జిల్లాలో ఎక్కడ డిబార్‌కు కానీ, మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడలేదు.

## వరిలో కాండం తొలిచే పురుగును గమనించాలి



చండూర్‌లో వరిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్త

చిలిపిచెడ్, మార్చి 28: వరిలో కాండం తొ లిచే పురుగును రైతులు గమనించా లని ఏరువాక శాస్త్రవేత రాహుల్ విశ్వకర్మ సూచించా రు. శుక్రవారం చండూర్‌లో రైతు చంద్రశేఖర్‌రెడ్డి సాగు చేస్తున్న పొలాన్ని ఆయన పరిశీలించారు. వరిలో కాండ తొలిచే పురుగు ని వారణకు ఎక రాకు 10 కిలోల 3జీ వేయాలన్నారు. రైతు చంద్రశేఖర్‌రెడ్డి తన పొలంలో కేపీఎస్ 10329 అనే రకం వేయడంతో ఈ రకం 120 రోజుల వ్యవధిలో కాలపరిమితి లో ఎక రాకు మంచి దిగుబడి వస్తుందన్నారు.

## అధిక ధరలకు మద్యం విక్రయించరాదు



నిజాంపేట, మార్చి 28: వైన్స్‌ల్లో నిర్వాహకులు అధిక ధరలకు మద్యం విక్రయించరాద ని ఎక్సైజ్ సీఐ నరేందర్‌రెడ్డి సూచిం చారు. శు క్రవారం నిజాంపేట లోని వైన్స్‌ను సందర్శిం చి స్టాక్ రికార్డులు పరిశీలించారు. వైన్స్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎక్సైజ్ ఎస్సై సిద్ధార్థ, సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత



శివ్వంపేట, మార్చి 28: ఉసిరికపల్లి మాజీ సర్పంచ్ సిలువేరి లక్ష్మయ్య తన మనవరాలు శ్రీవల్లి పుట్టిన రోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో పాఠశాల అదనపు గది నిర్మాణం కోసం కృషి చేశానన్నారు.

## చండికామాత ఆలయంలో చోరీకి యత్నం

శివ్వంపేట, మార్చి 28: చండి గ్రామంలోని చండికామాత ఆలయంలో గురువారం అర్ధ రాత్రి దుండగులు చోరీకి యత్నించారు. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండగు లు ఆలయ తాళాలు పగలగొట్టి సామగ్రి చిందరవందరగా పడేసి, సీసీ కెమెరాలు ధ్వంసం చేశారు. శుక్రవారం ఆలయం ఎదుట సీసీరోడ్డుకు నీరు పట్టేందుకు వచ్చిన ఆలయ చైర్మన్ అంతిరెడ్డిగారి నర్సారెడ్డి చూసే వరకు తాళం పగలగొట్టి వస్తువులు చిందర వందరగా ఉన్నాయి. పోలీసులు పరిశీలించి, దుండగులు చోరీకి యత్నించినట్లు తెలిపారు. నర్సారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



కౌడిపల్లి, మార్చి 28: ఉగాది పర్వది నాన్ని పురస్కరించుకుని శ్రీరాయగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు రావాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీ తాలక్ష్మారెడ్డికి వెల్మకన్న గ్రామస్తులు శుక్ర వారం ఆహ్వాన పత్రిక అందజేశారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌ల జోలికి వెళ్లొద్దు

పాపన్నపేట, మార్చి 28: ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, గేమ్‌ల జోలికి వెళ్లి, అందమైన జీవితాన్ని నా శనం చేసుకోవద్దని పాపన్నపేట ఎస్ఐ శ్రీని వాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలే కర్లతో మాట్లాడుతూ ఐపీఎల్ మ్యాచ్‌లు జరు గుతున్న వేళ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడి, ఆర్థికంగా నష్ట పోవద్దని హెచ్చరించారు. ఆన్ లైన్ గేమ్స్ కూడా ప్రమాదకరమన్నారు. యు వత తెలిసీ తెలియక ఆన్‌లైన్ బెట్టింగ్‌ల జోలికి వెళ్లి నష్టపోయి చివరకు దిక్కుతోచని పరిస్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ మోసా లకు, బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## నిజాంపేటలో చలివేంద్రం ప్రారంభం



నిజాంపేట, మార్చి 28: నిజాంపేటకు చెందిన కీ.శే.పాక మైసయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు నాగరాజు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ రమ్యశ్రీ శుక్రవారం ప్రారంభించారు.